RNI NO : TELTEL/2023/88524

మెదక్ టైమ్స్ దిన పత్రిక

అనుభవం..!

కాలం ఎవరికోసం ఆగదు..
ప్రతి అనుభవం ఎక్కడో ఒకచోట
ఉపయోగపడుతుంది ...
ఎందుకంటే ఏ అనుభవం సులువుగా రాదు...
అనుభవిస్తే తప్ప...!

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 306
శుక్రవారం, అక్టోబర్ 23, 2026 , పేజీలు - 4 వెల : 2/-

హైదరాబాద్‌లో
'అలయ్ బలయ్'..

- అట్టహాసంగా ప్రారంభమైన వేడుకలు
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ వేడుకలు
- మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం
- 'నషా ముక్త్ భారత్' థీమ్‌తో ఈ ఏడాది వేడుకల నిర్వహణ
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక ప్రదర్శనలు



హైదరాబాద్ :హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహించే 'అలయ్ బలయ్' సాంస్కృతిక కార్యక్రమం ఈరోజు అట్ట హాసంగా ప్రారంభమైంది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మిల నేతృత్వంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటిచె బుతూ, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ప్రతి ఏటా దసరా తర్వాత కులమతాలు, రాజకీ యాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ కార్య క్రమంలో తెలంగాణ జానపద కళారూపాలను ప్రదర్శిస్తున్నారు.

సాహసం చేశాం

- వందేళ్లలో ఎవరూ చేయని పని తమ ప్రభుత్వం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామని పునరుద్ఘాటించారు.



హైదరాబాద్ :ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నివాళులర్పించింది. వారి కుటుంబాలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పోలీస్ అమరవీరుల కుటుంబా లకు అందించే పరిహారాన్ని భారీగా పెంచామని వెల్లడించా రు. 2028 నాటికి పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో మహిళా భద్రత, డ్రగ్స్ గంజాయి సైబర్ నేరాల కట్టడి, కల్తీ ఆహారంపై ప్రభుత్వ చర్యలపై సీఎం వివరాలు వెల్లడించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీస్ స్మారక పరేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్‌తోపాటు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

2047 నాటికి
వికసిత్ భారత్‌ను నిర్మించాలి



హైదరాబాద్, అక్టోబర్ 22: దేశ ప్రజలందరికీ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అలాయ్ బలాయ్, విజ యదశమి శుభాకాంక్షలు తెలిపారు. 2047 నాటికి భార తదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆకలి, దప్పులు లేని సమా జాన్ని నిర్మించడంతో పాటు అవినీతికి, అహాయిత్యాలకు తావులేని దేశంగా భారత్‌ను అభివృద్ధి చేయాలని ఆకాం క్షించారు.గతంలో భారతీయుల మధ్య ఉన్న విభేదాలను బ్రిటిష్ పాలకులు తమకు అనుకూలంగా మలుచుకుని దేశాన్ని పాలించారని, ఆ క్రమంలో మన సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీశారని గుర్తుచేశారు. అందువల్ల ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

పాలమూరు నుంచి డిండికి
నీటి తరలింపును ఆపండి

- ఉత్తమ్‌కుమార్ రెడ్డితో పాలమూరు జిల్లా నేతలు భేటీ అయ్యారు.
- డిండికి ఏదుల నుంచి కాకుండా వేరే మార్గం ద్వారా నీరు తీసుకోవాలని నేతలు కోరారు.



హైదరాబాద్ :
పాలమూరు ప్రాజెక్టుల విషయం లో కీలక పరిణామం చోటు చేసు కుంది. పాలమూరు నుంచి డిండి ప్రాజెక్టుకు నీటి తరలింపును ఆపా లని జిల్లా ప్రతినిధులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశా రు. పాలమూరు జిల్లాలో పెం డింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పనులను త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ మంత్రిని కోరినట్లు ఉమ్మడి పాల మూరు జిల్లా ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఏదుల నుంచి డిండికి నీటిని తరలించే అంశాన్ని చర్చిం చినట్లు చెప్పారు. ఈ అంశంపై అధికారులతో చర్చించి అన్ని ప్రాంతాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉమ్మడి పాలమూరు

మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకోవడం
గర్వంగా ఉంది



న్యూ ఢిల్లీ : భారత్‌తో తమ దేశానికి సానుకూల సంబంధాలు ఉన్నాయని, ఇరు దేశాల మధ్య ప్రయోజనాల సంఘర్షణకు తావులేదని పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ స్పష్టం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీని తన స్నేహితుడిగా చెప్పుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. గురువారం దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్ పోషిస్తున్న పాత్రను ప్రశంసించారు. వాణిజ్యం, రక్షణ, సాంకేతికత సహా కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించడమే లక్ష్యంగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు."భారత్? వంటి శక్తివం తమైన దేశానికి నాయకత్వం వహిస్తున్న మోదీని నా స్నేహితుడిగా పిలుచుకోవడం గర్వకారణం.

2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు- కేజ్రీవాల్‌కు పంజాబ్‌లో
పతనం తప్పదు

- దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికీ ఎన్నికల్లో విజయం సాధించదని అమిత్ షా పేర్కొన్నారు.
- త్వరలో పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్‌ప్రభుత్వాన్ని ప్రజలు తగిన సమాధానం ఇస్తారని తెలిపారు.



న్యూ ఢిల్లీ : కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోమంత్రి అమిత్ షా గురువారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికి కూడా ఎన్నికల్లో విజయం సాధించదని పేర్కొన్నారు. చొరబాటుదారులను కాపాడటానికే ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీపై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. వచ్చే ఏడాది పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. పంజాబ్ నుంచి ఆప్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తారని హెచ్చరించారు. యమునా నదిని శుభ్రపరిచేందుకు చేపట్టిన రూ. 8,941 కోట్ల ప్రాజెక్టులను అమిత్ షా గురువారం ప్రారంభించారు.

మా ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే
బాధ్యత నాది



హైదరాబాద్, అక్టోబరు 22 : తమ ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత తనదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నాడు ఎన్టీఆర్ రూ.2లకు కిలో బియ్యం ఇస్తే.. తాము సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. 3.48 కోట్ల మందికి నేడు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. (శుక్రవారం) హైదరాబాద్‌లో పండగ సాయన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కొడంగల్ నియోజక వర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని తెలిపారు.ముదిరాజులు విశ్వసనీయమైన వారని కొనియాడారు. స్వాములు తన భూమిని ఆక్రమించుకొన్నప్పుడు పండుగ సాయన్న ఎదురుతిరిగారని తెలిపారు. జాం హయాంలో దొరలు పేదలభూమి ఆక్రమిస్తుంటే పేదలకు అండగా పండగ సాయన్న నిలిచారని ప్రశంసించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు..
నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ ఇన్‌ఛార్జీల నియామకం



హైదరాబాద్, అక్టోబరు 22 :తెలంగాణలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ఇన్‌చార్జీలను నియమి ంచింది. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో ఈ రోజు నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇన్‌చార్జీల పేర్లను ప్రకటించారు.ఈ మేరకు 6 జిల్లాల్లోని నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జీలను ప్రకటించారు. ఖమ్మం--వరంగల్--నల్గొండ,మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నియోజకవర్గాల వారీగా సంబంధిత నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లే బాధ్యతలను కేటీఆర్ ఇన్‌చార్జీలకు అప్పగించారు.

సీఎం చంద్రబాబుతో పవన్ భేటీ
స్థానిక ఎన్నికలపై చర్చ

- సీఎం చంద్రబాబు నివాసానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లారు.
- స్థానిక సంస్థల ఎన్నికలపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలకంగా చర్చించారు.



అమరావతి, అక్టోబరు 22:
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ చోటుచేసుకు ంటున్న పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలకంగా చర్చించారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు ఆదేశాలు, ఎన్నికల వాయిదా నేపథ్యంలో తాజా పరిస్థితులు, కూటమి పార్టీల్లో రెబల్ అభ్యర్థుల వ్యవహారం పై ఇరువురు నేతలు సమాలోచనలు జరిపినట్లు సమాచా రం. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నెలకొన్న పరిస్థితులపైనా చర్చించినట్లు తెలిసింది.తాజా పరిణామాలపై ఆరా: పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల తుది జాబితా విడుదలను నిలిపివేయాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకున్న మార్పులు, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం. ఎన్నికల సంఘం తదుపరి నిర్ణయం, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అనుసరించాల్సిన విధానంపైనా చర్చించి నట్లు తెలుస్తోంది.రెబల్స్ వ్యవహారంపైనా చర్చ: స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయం, అభ్యర్థుల ఎంపికతో పాటు రెబల్ అభ్యర్థుల పోటీ అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం.

కేసీఆర్, రేవంత్ ఒకరినొకరు
కాపాడుకుంటున్నారు



నిజామాబాద్: తెలంగాణలో రైతుల పరి స్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన ట్లుగా మారిందని నిజామా బాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉంటు ందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని ఆరోపించా రు. రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం ప్రకటించిన తర్వాతే క్రా ప్ హాలిడే గురించి నిర్ణయం తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ధర్మపురి అరవింద్ పలు విమర్శలు చేశారు.

మంత్రులు, ఎమ్మెల్యేల కార్లకు
ధరల పరిమితి



చెన్నై:తమిళనాడు ప్రభుత్వం మం త్రులు, శాసనసభ్యులకు కేటా యించే అధికారిక వాహనాల కొనుగోలుపై కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చింది. మంత్రులు, ఇతర సీనియర్ ప్రజాప్రతినిధులకు రూ. 26 లక్షల వరకు, ఇతర ఎమ్మెల్యేలకు రూ. 15 లక్షల వరకు గరిష్ఠ ధర పరిమితిని విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శాసనసభ్యుల ప్రయాణ భత్యం నిబంధనలను సవరిస్తూ కొత్త గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

అటవీ సంరక్షణ సుస్థిర వ్యవసాయ పద్ధతులతో ఉద్గారాలను తగ్గించొచ్చు

● ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఈడీఎఫ్ ముఖ్య సలహాదారు హిషామ్ ముండోల్

పటాన్‌చెరు, అక్టోబర్ 22: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

అటవీ సంరక్షణ, సుస్థిర వ్యవసాయం, పునరుత్పాదక ఇంధన విస్తరణ, ఇంధన సామర్థ్యం మెరుగుదల పద్ధతుల ద్వారా భారతదేశ లక్ష్యమైన 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించగలమని పర్యావరణ రక్షణ నిధి (ఈడీఎఫ్)కి భారతదేశంలో ముఖ్య సలహాదారు హిషామ్ ముండోల్ ఆశాభావం వ్యక్తపరిచారు. గీతం, హైదరాబాదులోని కౌటి ల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్. పి.పి)లో 'ఉమ్మడి సుస్థిర శ్రేయస్సుకు ఒక భారతీయ మార్గం' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఉద్గా రాలను తగ్గిస్తూ, అభివృద్ధి, పర్యావరణ లక్ష్యా లను సాధిస్తూనే భారతదేశం ఆర్థిక వృద్ధిని ఎలా వేగవంతం చేయగలదో ఆయన వివరి ంచారు.తన విస్తృత అనుభవం ఆధా ంగా, ముండోల్ సుస్థిర జీవనోపాధులు, వాతావరణ కార్యాచరణ, బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతులు, సమ్మిళిత ఆర్థిక వృద్ధిపై అంత ర్దృష్టులను పంచుకున్నారు. సైన్స్, ఆర్థిక శాస్త్ర



ం, వాతావరణ పరిష్కారాల కూడలిలో ఈడీఎఫ్ చేస్తున్న కృషిని విద్యార్థులకు తెలి యజేశారు. మీథేన్ శాట్ ఉపగ్రహ మిషన్ తో సహా వినూత్న పర్యావరణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఈడీఎఫ్ పాత్రను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. 2070 నాటికి నిరక సున్నా ఉద్గారాల దిశగా భార తదేశ మార్గాన్ని నొక్కి చెబుతూ, పునరుత్పా దక ఇంధన నిల్వ సవాళ్లను పరిష్కరించడం, ఎరువుల వినియోగాన్ని మెరుగుపరచడం, మెరుగైన పశువుల దాణా పద్ధతుల ద్వారా మీథేన్ ఉద్గారాలను తగ్గించడం వంటి వాటి ఆవశ్యకతను ఆయన విశదీకరించారు. మధ్యప్రదేశ్ లోని ఇండోర్ ను ఉదహరిస్తూ, పర్యావరణ కార్యక్రమాలలో ప్రజల భాగస్వా మ్యం ప్రాముఖ్యతను కూడా ఆయన స్పష్టీ కరించారు. ఇండోర్ లో, వ్యర్థాలను వాటి మూలం వద్దనే వేరు చేయడంలో పౌరులు గణనీయమైన పురోగతి సాధించారన్నారు.ఈ సందర్భంగా, వాతావరణ విధానం, సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పురోగతిని సాధించ డంలో మార్కెట్లు, సాంకేతికత పాత్ర వంటి అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ముండోల్ సమాధానమిచ్చారు.వాతావరణ



పరిష్కారాలు, మార్కెట్ ఆధారిత యం త్రాం గాలు, వాతావరణ సాంకేతికత ద్వారా సుస్థిర శ్రేయస్సుపై దృష్టి సారిస్తూ, భారతదేశంలో ఈడీఎఫ్ వ్యూహానికి ముండోల్ నాయకత్వం వహిస్తున్నారు. ఆయన విశిష్ట వృత్తి జీవితంలో చిల్డ్రన్స్ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్ ఫౌండేషన్, భారతదేశ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వికీమీడియా ఫౌండేషన్లలో నాయకత్వ పాత్రలను పోషించారు.భారతదేశానికి మరి ంత సుసంపన్నమైన, సమానమైన భవిష్య త్తును రూపొందించడంలో సహాయ పడటా నికి, ఆర్థిక వృద్ధి, పర్యావరణ సుస్థిరత, సమ్మి శిత ప్రజా విధానాలను ఏకీకృతం చేయడంపై ఈ ఉపన్యాసం విద్యార్థులకు విలువైన దృక్పథాలను అందించింది.

పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు



పాపన్నపేట,అక్టోబర్,22, (మెదక్ టుడే న్యూస్)

తెలంగాణ వీరుడు పండుగ సాయన్న ముది రాజ్ 174వ జయంతి వేడుకలను పాపన్న పేట మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ, పేదల పక్షాన పోరాడిన పండుగ సాయన్న త్యాగాలు,పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నా రు.ముదిరాజ్ సమాజ అభివృద్ధి, ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చా రు.ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య, ఉపాధ్యక్షుడు బుడిమె సత్య నారాయణ, యువజన అధ్యక్షుడు కిర ణ్,నాయకులు టేక్మాల్ సాయిలు,బొక్కల బాగ య్య,ఏసు వెంకటేశం, ఆంజనేయులు,విఠల్, మల్లేశం,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచిన ప్రజావీరుడు పండుగ సాయన్న





● ఆయన పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శం

● పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,

మెదక్,అక్టోబర్,22,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు.తెలంగాణ ప్రజల జానపద చరిత్రలో పేదల పక్షాన నిలిచి, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజావీ రుడిగా పండుగ సాయన్న ప్రత్యేక గుర్తింపు పొందారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేదలకు అండగా నిలవడం, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరా డటం ఆయన జీవి తంలో ప్రధానమైన విలు వలని గుర్తు చేశారు.పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, సమాజంలో సమానత్వం, మానవత్వం, సేవాభావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతతో వ్యవ హరిస్తూ, బలహీన వర్గాలకు అండగా నిల వడం ద్వారా ఆయన ఆశయాలను భావి తరాలకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, సీఐ సందీప్ రెడ్డి, ఎస్సై లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అశుభ్రతకు నిలయంగా సికింద్రాబాద్ నియోజకవర్గం

● రోడ్లపై చెత్త కుప్పలు.. మట్టి దిబ్బలు.. గుంతలమయంగా రహదారులు

● లాలాపేట పెద్ద నాలా వద్ద మురుగునీటి దుర్గంధం.. మున్సిపల్ యంత్రాంగం పర్యవేక్షణ ఏది.?

● ప్రజల సమస్యలు పట్టని పాలకులు.. ప్రశ్నించే దమ్ము లేని ప్రతిపక్ష నేతలు

● తెల్లచొక్కాలకే పరిమితమైన నాయకత్వం.. ప్రజలకు దక్కని ఒక్క పరిష్కారం


సికింద్రాబాద్,అక్టోబర్,22, మెదక్ టుడే న్యూస్:

సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమ స్యలు రోజురోజుకూ తీవ్రంగా పేరుకు పోతున్నా పట్టించుకునే నాథుడే కరువ య్యాడు. రోడ్లపై చెత్త కుప్పలు, వీధుల్లో మట్టి దిబ్బలు, గుంతలమయంగా మారిన రహ దారులు, డ్రెయినల్లో నిలిచిపోయిన మురు గునీరు.. వెరసి నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో అపరిశుభ్రత ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేస్తోందనే విమర్శలు విని పిస్తున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదు పాయాలు కల్పించాల్సిన అధికారులు ఎక్కడు న్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారు.అన్న ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

రోడ్లపై చెత్త కుప్పలు, పారిశుద్ధ్యం గాలికే..

ప్రజలు నివసించే ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడాల్సిన మున్సిపల్ యంత్రాంగం బాధ్య తను విస్మరిస్తోందా అన్న అనుమానాలు కలు గుతున్నాయి. రోడ్ల పక్కన పేరుకుపోతున్న చెత్త, అక్కడక్కడా కనిపిస్తున్న మట్టి దిబ్బలు ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన సిబ్బం ది విధుల నిర్వహణపై పర్యవేక్షణ ఎంతవ రకు ఉందన్నది ప్రశ్నార్థకంగా మారింది. పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరుగుతు న్నాయా. క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీలు చేస్తున్నారా. లేక కార్యాలయాలకే పరిమిత మవుతున్నారా. అన్న దానిపై డిప్యూటీ కమిష నర్లు కానీ జోనల్ కమిషనర్ కానీ ఏ రోజు పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గుంతలమయంగా రహదారులు.. ఇంజనీరింగ్



విభాగం ఏం చేస్తోంది.?

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు రహ దారులపై గుంతలు వాహనదారులకు ఇబ్బం దులు కలిగిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నా యి. రహదారుల మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని అందించా ల్సిన ఇంజనీరింగ్ విభాగ అధికారులు పూర్తి బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. వీళ్ళ పనితీరుపై గతం నుండి ప్రస్తుతానికి అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా ఇప్ప టివరకు డిప్యూటీ, జోనల్ కమిషనర్లు పట్టి ంచుకున్న దాఖలాలు లేవు మరి ఎందుకో. గుంతలు ఏర్పడిన వెంటనే తాత్కాలిక మరమ్మతులు కూడా చేయలేని బాధ్యతా రాహిత్యం, శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు, పాఠశాలలకు వెళ్లే చిన్నారులు ప్రయాణించే రహదారులపై నిర్లక్ష్యం ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. ఎన్ని గుంతలు ఉన్నా పట్టించుకునే దిక్కు లేదనే ప్రజల ఆవేదనను ఉన్నత అధికారులు ఇప్పటికైనా గుర్తించాలి.

లాలాపేట పెద్ద నాలా వద్ద దుర్గంధం.. ప్రజారోగ్యానికి ముప్పు

లాలాపేట పెద్ద నాలా వద్ద మురుగునీరు నిలిచిపోయి అతి దారుణంగా దుర్వాసన వెద జల్లుతున్న పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారిం చాల్సిన అవసరం ఉంది. డ్రెయినేజీ వ్యవస్థలో



అడ్డంకులు ఏర్పడితే వాటిని తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలి. మురుగునీటి నిల్వలు దోమల పెరుగుదలకు, పరిసరాల అపరిశుభ్రతకు కారణమయ్యే ప్రమాదం ఉంది. సమస్యను గుర్తించిన వెం టనే శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాలు స్పం దించాలి. ప్రజలు దుర్గంధాన్ని భరిస్తూ జీవిం చాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతోందన్న ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలి.

పర్యవేక్షణ శూన్యం, బాధ్యత ఎవరిది.?

పారిశుద్ధ్యం, రహదారుల నిర్వహణ, డ్రెయి నేజీ సమస్యలు ఒక్క రోజులో పరిష్కారం కావు. అయితే వాటిని గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడం అధికారుల బాధ్య త. క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును పర్య వేక్షించాల్సిన ఉన్నతాధికారులు నిరంతర తని ఖీలు చేపట్టాలి. సమస్యలపై ఫిర్యాదులు వచ్చి నప్పుడు స్పందించి, పరిష్కారానికి గడువు నిర్ణయించి, పనుల పురోగతిని ప్రజలకు తెలి యజేయాలి. ప్రజాధనం ఖర్చవుతున్న ప్పుడు పనుల నాణ్యత, నిర్వహణపై జవాబు దారీతనం కూడా ఉండాలి కానీ సికింద్రాబాద్ జోన్ పరిధిలో ఉన్న సర్కిలలో ఈ పరిస్థితి ఎప్పుడు కనిపించలేదు, కనిపించదు కూడా అన్న విమర్శలు ఉన్నాయి.

తెల్లచొక్కాల నాయకులారా.. ప్రజా సమస్యలు కనిపించడం లేదా.?

ప్రజల ఓట్లతో పదవులు పొందిన నాయకులు ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలను తెలు సుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నికల సమ యంలో హామీలు ఇవ్వడం, ఆ తర్వాత ప్రజల ఇబ్బందులను అసలు పట్టించుకోక పోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. అధికార పక్ష నాయకులే కాకుండా ప్రతిపక్ష నేతలు కూడా ప్రజా సమస్యలపై గళమెత్తాలి. రోడ్ల దుస్థితి, చెత్త సమస్య, డ్రెయినేజీ దుర్వాసన వంటి అంశాలపై అధికారులను నిలదీసి పరిష్కారం సాధించాలి. ప్రజల సమస్యలను ప్రశ్నించని ప్రతిపక్ష నాయకులు ఉన్నా లేనట్టే అన్న విమర్శలకు తావివ్వకూడదు.

తెల్లచొక్కాలు ధరించి నాయకులుగా చలామ ణి కావడం కాదు. ప్రజల కష్టాల్లో పాలు పంచుకున్నప్పుడే నిజమైన నాయకత్వానికి అర్థం ఉంటుంది. సికింద్రాబాద్ నియోజక వర్గంలో ఒక్కో సమస్యను గుర్తించి పరిష్కరిం చేందుకు చొరవ చూపని నాయకులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు.

ఇప్పటికైనా సమస్యను తీరుస్తారా.?

సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో నెల కొన్న అనేక సమస్యలపై మున్సిపల్ అధి కారులు, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి చెత్త కుప్పలను తొలగించాలి, గుంతల రహదారులకు మరమ్మతులు చేపట్టాలి, లాలాపేట పెద్ద నాలా వద్ద మురుగునీటి సమ స్యను పరిష్కరించాలి. సమస్యాత్మక ప్రాం తాలను గుర్తించి చర్యల ప్రణాళిక రూపొం దించాలి. ప్రజలకు కావాల్సింది రోడ్లపై, చౌరస్తాలలో ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు కాదు, క్షేత్రస్థాయిలో కనిపించే పరిష్కారాలు. సికింద్రాబాద్‌ను పరిశుభ్రంగా, సురక్షితంగా మార్చే బాధ్యత నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పించుకోలేరు. ప్రజల సహ నాన్ని పరీక్షించకుండా ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి దిగుతారా. లేదా. అన్నది వేచి చూడాలి.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓపెన్ హౌస్ షో

● విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

మెదక్,అక్టోబర్,22,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా రేపు శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాం గణంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్ షో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు.విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని పోలీసుల విధులు, సేవలు, త్యాగాలపై అవగాహన పెంపొందిం చుకోవాలని కోరారు.దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాల ర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించే ఓపెన్ హౌస్ షోలో పోలీస్ శాఖ వినియోగించే పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, నేరాల నియంత్రణలో పోలీసుల పాత్ర తదితర అంశాలను విద్యా ర్థులకు వివరించనున్నారు.పోలీసులు ప్రజల రక్షణ కోసం నిరంతరం అందిస్తున్న సేవలను



విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను ప్రజ లకు తెలియజేసేందుకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీలు, కొవ్వొత్తుల ర్యాలీలు, అవ గాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు, యువత ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

మజిల్స్ పెరగాలంటే ఎంత ప్రోటీన్ తీసుకోవాలి, అసలు ప్రోటీన్ విషయంలో ఎవరు జాగ్రత్తగా ఉండాలి

మానవ శరీర నిర్మాణానికి అన్ని పోషకాలు చాలా ముఖ్యం. అందులో ప్రోటీన్ కూడా ఒకటి. ప్రోటీన్ అనేది శరీర నిర్మాణానికి కణాల మరమ్మతుకి, ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన పోషకం. దీనిని తీసుకోవడం వల్ల కండరాలు, బలం పెరుగుతుంది. అంతేకాకు ండా, బరువు కూడా కంట్రోల్ అవుతుంది. ఎముకల ఆరోగ్యం బాగుండాలన్నా, ఇమ్యూ నిటీ పెరగాలన్నా, చర్మం, జుట్టు, గోళ్ల ఆరో గ్యం బాగుండాలంటే ప్రోటీన్ అనేది చాలా ముఖ్యం. అందుకే, ప్రోటీన్‌ని తీసుకోవాలి. అయితే, ఒకరికి ఎంత ప్రోటీన్ అనేది అవసరమవుతుంది. సరైన విధంగా ఎలా తీసుకోవాలి.పోషకాహారంలో ప్రోటీన్ కూడా కీ రోల్ పోషిస్తుంది. మన బాడీలో ఎన్నో విధులకి హెల్ప్ చేసే ప్రోటీన్ మన ప్లేట్‌లో ఉండాల్సిందే. దీనిని సరైన విధంగా తీసు కుంటేనే మనకి ఆయా లాభాలు ఉంటాయి. ప్రోటీన్ ఎక్కువగా తీసుకున్నా, తక్కువగా తీసుకున్నా చాలా సమస్యలొస్తాయి. అందుకే,



సరైన మోతాదులోనే తీసుకోవాలి. దీనికోసం కొన్ని ముఖ్య విషయాలని షేర్ చేస్తున్నారు డైటీషియన్ గౌసియా అజీజ్(కన్సల్టెంట్, , న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్, స్పర్శ్ హాస్పిటల్ యలహంక). ప్రోటీన్ తీసుకోవాలని తీసు కోవడం కాదు. అసలు ఎంత పరిమాణంలో తీసుకోవాలి. తీసుకోవడానికి సరైన పద్ధతి ఏంటో తెలుసుకోండి.భోజనం చేసిన తర్వాత కడుపు ఉబ్బరం ం తేన్పులు రాకుండా ఉండాలంటే పాటించాల్సిన చిట్కాలు!

ఎంత పరిమాణంలో తీసుకోవాలి?

ప్రోటీన్‌ని ఎవరు ఎంత పరిమాణంలో



తీసుకోవాలనేది వ్యక్తిగతమైనవి. అందరూ ఒకే పరిమాణంలో తీసుకోవద్దు. కేవలం శరీర బరువుని బట్టి ప్రోటీన్ తీసుకోవడం సరైంది కాదు. ప్రోటీన్ అవసరాలనేవి పూర్తి గా వ్యక్తిగతం. ఆరోగ్యంగా ఉండేవారు వారి వయసు, శరీర బరువు, వారు చేసే పనితో పాటు ఆరోగ్య పరిస్థితిని బట్టి ప్రోటీన్ పరి మాణం తెలుసుకుని తినాలి.

రెసిస్టెన్స్ ట్రైనింగ్ చేసేవారికి

రెగ్యులర్‌గా రెసిస్టెన్స్ ట్రైనింగ్ చేసేవారికి, ఎలాంటి పనులు చేయని వారికంటే ఎక్కువ ప్రోటీన్ అవసరమవుతుంది. ఇక పెద్దవారికి కూడా కండరాల బలం కోసం సరైన మోతా దులో ప్రోటీన్ తీసుకోవాలి. అలా అని ఎక్కు వగా ప్రోటీన్ తీసుకుంటే కండరాలు పెరుగు తాయని చెప్పలేం. మనం తీసుకునే ఫుడ్ క్వాలిటీ, తీసుకునే మీల్స్‌లో ప్రోటీన్ శాతం, రెసిస్టెన్స్ వర్కౌట్, సరైన రెస్ట్ అనేవి చాలా ముఖ్యం.ఎంత పరిమాణంలో ప్రోటీన్

మనం తీసుకునే ప్రోటీన్ పోర్షన్ అనేది పదార్థాలని బట్టి మారుతుంటుంది. రోజూ 10 గుడ్లు, 200 గ్రాముల చేపలు, 400 గ్రాముల చికెన్ తింటే ఎక్కువ ప్రోటీన్ అందు తుంది. కానీ, ఇది అందరికీ అవసరం లేదు. ఇలానే ప్రోటీన్ ఎక్కువగా తీసుకుంటే ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్స్‌ని తీసుకోలేం. పండ్లు, కూరగాయలు, గ్రెయిన్స్, ఇతర ముఖ్య పోషకాలని కూడా తీసుకోవడానికి వీలవ్వదు.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి?

ప్రోటీన్ తీసుకోవడం మంచిదే. కానీ, ఎక్కు వగా తీసుకుంటే చాలా సమస్యలొస్తాయి. ముఖ్యంగా, ఆల్రెడీ కిడ్నీ, లివర్ ప్రాబ్లమ్స్, ఇతర సమస్యలు ఉన్నవారు ప్రోటీన్ విష యంలో ఆలోచించాలి. డాక్టర్ సలహాతోనే ఎంత పరిమాణంలో తీసుకోవాలి? ఏం తీసు కోవాలని తెలుసుకుని మరీ తినాలి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి సరైన మార్గదర్శకత్వం అనేది అవసరం.

కండరాల పెరుగుదల కోసం

ప్రోటీన్ తీసుకుంటే కండరాలు బలంగా ఉం టాయి. నిజమే. కానీ, అందరూ ఒకేలా ప్రోట ీన్ తీసుకోవడమనేది సరైంది కాదు. ఎవరి ఆరోగ్య పరిస్థితి,

వారి వయసు, ఇతర అం శాల ఆధారంగా ప్రోటీన్‌తో పాటు బ్యాలెన్స్‌డ్ డైట్ మెంటెయిన్ చేస్తూ కేలరీలని సరిగ్గా తీసుకోవాలి. అలానే మంచి వర్కౌట్ కూడా కండరాల ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది.

పదోన్నతితో బాధ్యత పెరుగుతుంది

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



●పదోన్నతి పొందిన ఏడుగురు పోలీసు సిబ్బందికి ర్యాంక్ చిహ్నాలు అలంకరించిన ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు.

మెదక్,అక్టోబర్,22,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు పోలీసు సిబ్బందికి పదోన్నతులు లభించాయి. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ వారికి ర్యాంక్ చిహ్నాలు అలంకరించి అభినందించారు.కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న షరీఫ్, రాజు, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, వెంకయ్యలకు పదోన్నతులు లభించగా, టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సంగయ్య, రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లేశం ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ వారికి ర్యాంక్ చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

శ్రీ వేదజనని వైదిక స్మార్త పీఠంలోన

వైభవంగా శరన్నవరాత్రోత్సవాలు

●జయలక్ష్మి నగర్ కాలనీలోని ప్రశాంత్ శర్మ నివాసంలో ఘనంగా ముగింపు వేడుకలు
●భక్తిశ్రద్ధలతో మహా చండీ హోమం, పూర్ణాహుతి
●భక్తులకు విశేష తీర్థప్రసాదాలు, మహా అన్నదానం

అమీన్‌పూర్, అక్టోబర్ 22:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సేవా కేంద్రమైన ‘శ్రీ వేదజనని వైదిక స్మార్త పీఠం’ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ ప్రశాంత్ శర్మ జయలక్ష్మి నగర్ కాలనీలోని తన నివాసంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతున్న ఈ ఉత్సవాలు నేటితో ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ ముగింపు సందర్భంగా పీఠంలో మహా చండీ హోమం, పూర్ణాహుతి, బలిప్రదాన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా, వైదిక నిష్ఠతో జరిపించారు. ఈ సందర్భంగా పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ ప్రశాంత్ శర్మ మాట్లాడుతూ.. భక్తుల విశేష ఆదరాభిమానాలు, సహాయ సహకారాలతో గత ఐదారు సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను మరింత వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలతో పాటు గత మూడేళ్లుగా పలు సేవా కార్యక్రమాలను కూడా నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. జగన్మాత దివ్య కటాక్షంతో భక్తులంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. హిందూ సమాజం అంతా ఐక్యంగా ముందుకు వచ్చి ఇటువంటి ధార్మిక, సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.



కాగా, శ్రీ వేదజనని వైదిక స్మార్త పీఠం సమస్త జాతక ముహూర్తాలు, జాతక విశ్లేషణలు-పరిష్కారాలు, నక్షత్ర-నవగ్రహ శాంతులు, నాగ ప్రతిష్ట, నవనాగ పూజ, నాగదోష నివారణలు, వివాహాది శుభ ముహూర్తాలు, గృహప్రవేశాలు, అలాగే చండీ, నవచండీ, శతచండీ, మహా సుదర్శన, రుద్ర హోమాలు, యజ్ఞ యాగాదులు మరియు దేవతా ప్రతిష్టలకు నిలయంగా సేవలందిస్తోందని వెల్లడించారు.హోమ ముగింపు అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి, ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పీఠం ప్రతినిధులు, వేద పండితులు మరియు స్థానిక కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నీరు, విద్యుత్ పొదుపుగా వినియోగించాలి.

●అధికారులకు ముందస్తు చర్యల ఆదేశాలు



మెదక్,అక్టోబర్,22,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. తాగునీరు, సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని కోరారు.తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసి నీరు, విద్యుత్ పొదుపులో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పండుగ సాయన్న అందరికీస్ఫూర్తిదాయకం

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్,అక్టోబర్,22,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)



అణగారిన, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పండుగ సాయన్న కనబరిచిన ధైర్యసాహసాలు, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.గురువారం మెదక్ కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ లో పండుగ సాయన్న జయంతి వేడుకలను నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆనాటి భూస్వాములు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న వీరోచితంగా పోరాడారని కొనియాడారు.సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించిన ఆయన ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.పం డుగ సాయన్న ఒక వర్గానికే పరిమితం కాకుండా అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి పి ఆర్ వో రామచంద్ర రాజు, క్యాంప్ ఆఫీస్ కార్యాలయ సిబ్బందికి తదితరులు పాల్గొన్నారు.కలెక్టరేట్లో డి ఆర్ వో అంబదాస్ రాజేశ్వర్ రాజేశ్వర్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్ ముది రాజ్ సంఘం నాయకులు, యువజన సంఘాలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



●మండలానికి ఆరుగురు ప్రత్యేక అధికారుల నియామకం
●కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్,అక్టోబర్,22,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, ప్రతి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.ఇందుకోసం మండలానికి ఆరుగురు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. ఒక్కో అధికారి నాలుగైదు గ్రామాల్లో పర్యటించి, మొదటి, రెండో విడతల్లో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించాలని,ఆర్థిక ఇబ్బందులున్న లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో మెదక్ జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, మంజూరైన ప్రతి ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



పక్కగా భూ రీ సర్వే



●జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్,అక్టోబర్,22,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
పక్కగా భూ రీ సర్వే చేసి భూ తగాదాలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలక్టర్ నగేష్ అన్నారు.గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలక్టర్ నగేష్ మాట్లాడుతూ.పక్కగా భూ సర్వే నిర్వహించి , రైతులకు భూ తగాదాలు లేకుండా చూడాలన్నారు. ఇప్పటికే 1200 ఎకరాల్లో భూ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో అధికారులందరూ పక్కా వివరాలతో సర్వే నిర్వహించాలన్నారు.ఈకార్యక్రమం లో ఆర్డీవో తూప్రాన్ భావయ్య ఎ డి ల్యాండ్ సర్వే కిషన్, తాహాసిల్దార్ ఆంజనేయులు, నాగరాజు, ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు

మెట్‌పల్లి--కోరుట్ల రహదారిపై ప్రమాదం





జగిత్యాల జిల్లా :మెట్‌పల్లి అక్టోబర్ 21
(మెదక్ టుడే న్యూస్)
మెట్‌పల్లి--కోరుట్ల జాతీయ రహదారిపై గురువారం కారు, లారీ ఢీకొన్న ఘటనలో, మెట్‌పల్లి నుంచి కోరుట్ల వైపు వెళ్తున్న కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో కారు కుడివైపు భాగం దెబ్బతింది.అయితే ఈ ప్రమాదంలో కారులో ప్రయా ణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాకపో వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.
ప్రమాదం జరి గిన అనంతరం లారీ డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోతుండగా, స్థానికులు వెంబడించి పట్టుకున్నట్లు సమాచారం.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మేడిగడ్డపై ఫిర్యాదు చేసి మూడేండ్లు గడిచినా

పట్టించుకోవడం లేదు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



మేడిగడ్డ బ్యారేజ్ కూల్చేశారని అధికారులకు ఫిర్యాదు చేసి మూడు సంవత్సరాలు గడిచింది. ఇంతవరకు ఆ కేసులో ఎలాంటి పురోగతి లేదని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొలిపి, ఆ కేసు గురించి గుర్తుచేయాలనే ఈరోజు మీడియా సమావేశం ఏర్పాటు చేశామన్నారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సీఈ సురేష్ నిజం చెప్పాడని అతన్ని సస్పెండ్ చేశారు. ఇప్పుడు ఐఏఎస్ అధికారుల కమిటీ వేశారు. సోషియాలజీ, హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదువుకున్న వాళ్లకు ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్, బొగ్గు వినియోగం ఎలా అర్థమవుతాయి? అని ప్రశ్నించారు. ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్ రావు ఇంటికి పోలీసులను పంపించారు. విద్యుత్ సంస్థలను బాగు చేసిన ఇంజినీర్లపై కక్ష ఎందుకు? అని నిలదీశారు కాగా, మేడిగడ్డ దగ్గర బాంబ్ పేలిన శబ్దం వచ్చింది. దీని మీద ఇన్వెస్టిగేషన్ చేయండని కాంగ్రెస్ మంత్రుల సమక్షంలో అప్పటి ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్ రావు చెప్పిన విషయం తెలిసిందే. మరోవైపు బీఆర్ఎస్ నేతలు సైతం రాజకీయ కుట్ర కోణంలోనే మేడిగడ్డ దగ్గర బాంబులు పెట్టి పేల్చారని, దీంతోనే పిల్లర్‌లో పగుళ్లు వచ్చాయని చెప్పారు.
ఫిర్యాదు చేసి ఇన్ని రోజులు అవుతున్నా మురళీధర్ రావు మాటలు విన్నాక, కావాలనే మేడిగడ్డ వద్ద బాంబులు పెట్టి పేల్చినట్లు బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు నేడు మరింత బలపడుతున్నాయి.

చేగుంటలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న

174వ జయంతి వేడుకలు ఘనంగా



చేగుంట, అక్టోబర్ 22 మెదక్ టుడే న్యూస్
చేగుంట మండల కేంద్రంలో తెలంగాణ రాబిన్ హుడ్, బహుజనుల బిడ్డ పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.చేగుంట మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బెదరబోయిన నాగభూషణం ముదిరాజ్‌లి ఆధ్వర్యంలో సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, ఇది తెలంగాణ ప్రభుత్వం ముదిరాజ్ జాతికి ఇచ్చే గొప్ప గౌరవమని అన్నారు.అలాగే ముదిరాజుల చిరకాల వాంఛ అయిన ముదిరాజ్ కులాన్ని బీసీ-డీ గ్రూపు నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుచేగుంట సర్పంచ్ శ్రీ సంద్రుగు సతీష్ ముదిరాజ్ , చేగుంట తాజా మాజీ ఎంపీపీ శ్రీ మాసుల శ్రీనివాస్ ముదిరాజ్ , ముదిరాజ్ నాయకులు శ్రీ సంద్రుకు స్వామి ముదిరాజ్ , శ్రీ బోయిని లోకసత్తా నరసింహులు ముదిరాజ్, శ్రీ కాశ బోయిన భాస్కర్ ముదిరాజ్, శ్రీ చిట్టబోయిన రఘుపతి ముదిరాజ్ , శ్రీ పులబోయిన రవి ముదిరాజ్ , శ్రీ తీగుల్ల ఆంజనేయులు ముదిరాజ్ , శ్రీ ఆరీగె యాదగిరి ముదిరాజ్ , శ్రీ మేకల శ్రీనివాస్ ముదిరాజ్ , శ్రీ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముదిరాజ్ , శ్రీ చిట్టబోయిన కుమార్ ముదిరాజ్ , ముదిరాజ్ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు.. నియోజకవర్గాల వారీగా

బీఆర్ఎస్ ఇన్‌చార్జీల నియామకం



తెలంగాణలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ఇన్‌చార్జీలను నియమించింది. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో ఈ రోజు నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇన్‌చార్జీల పేర్లను ప్రకటించారు.ఈ మేరకు 6 జిల్లాల్లోని నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జీలను ప్రకటించారు. ఖమ్మం--వరంగల్--నల్గొండ,మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నియోజకవర్గాల వారీగా సంబంధిత నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లే బాధ్యతలను కేటీఆర్ ఇన్‌చార్జీలకు అప్పగించారు.
నియోజకవర్గాల వారిగా ఇన్‌చార్జీల వివరాలివే..

ఐబ్రోస్ అందంగా

మందపాటి కనుబొమలు ఉంటే మనకు నచ్చిన షేప్ చేయించుకోవచ్చు. జుట్టుతో పాటు కనుబొమలు కూడా పల్చబడిపోతూ ఉంటాయి. అలాంటప్పుడు ముఖానికి అనుకున్న అందం రాదు. అందుకే వాటికోసం ప్రత్యేక సంరక్షణ అవసరం.కోల్డ్‌ప్రెస్డ్ ఆముదాన్ని చిన్న బ్రష్ లేదా కాటన్ స్వాబ్‌తో అద్ది కనుబొమల మీద సమంగా రాసి రాత్రంతా వదిలేయాలి. అందులో ఉండే రిసినోలిక్ ఆసిడ్ కనుబొమల వెంట్రుకల కుదుళ్లను కండిషనింగ్ చేస్తుంది.
గోరువెచ్చగా చేసిన ఆలివ్ నూనె లేదా కొబ్బరి నూనెను కనుబొమలమీద వేసి మృదువుగా మర్దనా చేయాలి. ఇలా ప్రతి రోజూ చేయడం వల్ల రక్త సరఫరా మెరుగుపడి, ఆ ప్రాంతానికి తగినంత ప్రొటీన్ అందుతుంది.

మెదక్ టుడే దిన పత్రిక

శుక్రవారం, అక్టోబర్ 23, 2026

ఈ నెల 25న పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

●హనుమకొండలో గోడపత్రిక ఆవిష్కరణ

●పోపా జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్



హనుమకొండ, అక్టోబర్ 22 ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవాన్ని ఈ నెల 25న ఉదయం 10 గంటల నుంచి వరంగల్ శివనగర్‌లోని పద్మశాలి కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు పోపా జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్ తెలిపారు. గురువారం హనుమకొండలోని పోపా కార్యాలయంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పద్మశాలి సామాజికవర్గ ప్రముఖులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు కమ్మర్త మురళి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, కూడా చైర్మన్ గుండు సుధారాణి, ప్రభాకర్ రావు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. పద్మశాలి సామాజికవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుండు కామేశ్వర్ కోరారు.ం

శంషాబాద్‌లో కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



రంగారెడ్డి, అక్టోబర్ 22

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శంషాబాద్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు, పార్టీ శ్రేణుల సమన్వయంపై సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యూవీఎస్ఈ యాప్‌తో ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు.. అప్రమత్తంగా ఉండాలి

●అధిక లాభాల ఆశతో డబ్బులు పోగొట్టుకోవద్దు

●తెలంగాణలో ఇప్పటికే 56 కేసులు నమోదు

●వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత హెచ్చరిక



వరంగల్, అక్టోబర్ 22

ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత హెచ్చరించారు. క్యూవీఎస్ఈ యాప్ ద్వారా పెట్టుబడి మోసాలు జరుగుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర సైబర్ క్రైమ్ విభాగాలు హెచ్చరించాయని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా మోసాలకు సంబంధించి తెలంగాణలో ఇప్పటికే 56 కేసులు నమోదైనట్లు వెల్లడించారు.సైబర్ నేరగాళ్లు బాధితులతో క్యూవీఎస్ఈ యాప్ ఏపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేయించి, బైనాన్స్ ఎక్స్ఛేంజ్ ద్వారా నగదును క్రిప్టోకరెన్సీగా మార్చి పెట్టుబడి పెట్టాలని ప్రలోభపెడుతున్నారని తెలిపారు. కనీసం 500 యూఎస్‌డీటీ (సుమారు రూ.54 వేలు) పెట్టుబడి పెడితే ఒక శాతం లాభం వస్తుందని, ఇతరులను చేర్పిస్తే రిఫరల్ బోనస్‌లు ఇస్తామని నమ్మిస్తున్నారని వివరించారు.తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే పథకాలను నమ్మవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే యాప్‌లు, ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. అనుమానాస్పద ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో పెట్టుబడులు పెట్టవద్దని హెచ్చరించారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ శ్వేత సూచించారు. అప్రమత్తతతోనే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో బాల కార్మికుల కలకలం

కొబ్బరికాయలు కొట్టే చోట చిన్నారులతో చాకిరీ..
భక్తుల నుంచి డబ్బుల వసూళ్లు
కాంట్రాక్టర్ కనుసైగల్లో వ్యవహారం.. ఈవో, సూపరింటెండెంట్ పర్యవేక్షణ ఏదీ.?
కొబ్బరికాయలో భక్తుడికి చిన్న ముక్క.. కాంట్రాక్టర్‌కు పెద్ద ముక్క
గతంలోనూ ఈవో, సిబ్బంది నిర్లక్ష్యంపై సస్పెన్షన్.. అయిన మారని అధికారుల తీరు
దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విధులు నిర్వహించడం లేదా పర్యవేక్షణ ఎక్కడ.?
కాంట్రాక్టుల వెనుక రాజకీయ అండదండలా.? భారీగా నగదు చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు
దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఆలయాలలో ప్రసాదం కరువు, కమిషనర్ ఆదేశాలు ఉన్న పట్టించుకోని ఈవోలు





హైదరాబాద్,అక్టోబర్,22, మెదక్ టుడే న్యూస్:
భక్తుల కొంగుబంగారంగా పేరొందిన బల్కంపేట శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో బాల కార్మికుల వినియోగం, కొబ్బరికాయలు కొట్టే కేంద్రంలో డబ్బుల వసూళ్లు, పారిశుద్ధ్య లోపాలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన ఆలయ ప్రాంగణంలో చిన్నారులతో పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆలయ నిర్వహణ బాధ్యతలు చూసుకోవాల్సిన అధికారుల పర్యవేక్షణ ఎక్కడ కాంట్రాక్టర్ వ్యవహారాలపై నిఘా లేదా అన్న ప్రశ్నలు భక్తుల నుంచి వినిపిస్తున్నాయి. బాల కార్మికులతో పనులు.. బాధ్యత ఎవరిది.?ఆలయంలో కొబ్బరికాయలు కొట్టే ప్రాంతంలో చిన్నారులను పనిలో పెట్టుకున్నారనే ఆరోపణలు వెలుగులోకి రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కొబ్బరికాయలు కొట్టడం, భక్తుల నుంచి డబ్బులు తీసుకోవడం వంటి పనుల్లో బాల కార్మికులు కనిపిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డబ్బులు ఎవరు అడగమన్నారని ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ పేరును ప్రస్తావిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో కాంట్రాక్టర్ కు ఈవో, సూపర్డెంట్ సహకారం ఎంత.? చిన్నారులను పనిలో పెట్టుకోవడానికి అనుమతి ఎవరిచ్చారు. ఆలయ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారా. నిర్వహిస్తే ఎందుకు పిల్లలను పెట్టుకున్నారని ప్రశ్నించలేదు అంటే కాంట్రాక్టర్ తో అధికారులు సిబ్బంది కుమ్మకయ్యారా అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. దీనిపై స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సైతం మౌనం వహించడం పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బాలలను పనిలో పెట్టుకోవడం చట్టపరంగా నిషేధితమైన సందర్భాల్లో కాంట్రాక్టర్, ఈవో, సూపర్డెంట్ లపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా బాలల వయస్సు, వారు చేస్తున్న పని స్వభావం, పని పరిస్థితులను అధికారులు పరిశీలించాలి. సీసీ కెమెరాలు పరిశీలించి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. భక్తుడికి చిన్న ముక్క.. కాంట్రాక్టర్‌కు పెద్ద వాటా.?
కొబ్బరికాయలు కొట్టే క్రమంలో భక్తులకు అందించే ముక్క చిన్నదిగా ఉండగా, మిగిలిన పెద్ద భాగాన్ని కాంట్రాక్టర్ వైపు తీసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దానికి తోడు కొబ్బరి నీళ్లను బాటలలో నింపి అమ్ముకోవడం జరుగుతుందని, భక్తులు సమర్పించే కొబ్బరికాయల విషయంలో పారదర్శకత పాటిస్తు న్నారా. కొబ్బరికాయలు కొట్టేందుకు వసూలు చేస్తున్న డబ్బులకు అధికారిక రుసుముల వివరాలు ప్రదర్శిస్తున్నారా. ఆదాయం ఎవరి ఖాతాలోకి వెళ్తోంది. అన్న ప్రశ్నలకు ఈవో సమాధానాలు చెప్పాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. భక్తుల విశ్వాసాన్ని వ్యాపార ప్రయోజనాలకు వాడుకుంటున్నారనే అనుమానాలకు తెరదించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, కమిషనర్ పైనే ఉంది. కాంట్రాక్టు కేటాయింపుల్లో రాజకీయ పలుకుబడి ఉందా.కొబ్బరికాయల కాంట్రాక్టు వ్యవహారంలో రాజకీయ అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టు కేటాయింపులు పారదర్శకంగా జరిగాయా.? టెండర్ నిబంధనలు పాటించారా ఆలయానికి రావాల్సిన ఆదాయం పూర్తిస్థాయిలో వస్తోందా. కాంట్రాక్టు ద్వారా భారీగా నగదు చేతులు మారుతోందన్న ఆరోపణల్లో వాస్తవమెంత. అనే అంశాలను ఉన్నతాధికారులు పరిశీలించాలి. కొంతమంది రాజకీయ నాయకుల కనుసైగల్లోనే టెండర్ల వ్యవహారం జరుగుతుందన్న విమర్శలు ఉన్నాయి.
గత ఘటనల నుంచి గుణపాఠం లేదా.
గతంలోనూ ఆలయ నిర్వహణలో నిర్లక్ష్యానికి సంబంధించి అప్పటి ఈవో, సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడినట్లు సమాచారం. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యవేక్షణ లోపాలపై మళ్లీ విమర్శలు రావడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. గత ఘటనల నుంచి అధికారులు ఏం నేర్చుకున్నారు. బాధ్యతలు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకునే వ్యవస్థ ఉందా.కాంట్రాక్టర్ వ్యవహారాలపై ఈవో, సూపరింటెండెంట్ ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నారా. స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యలపై దృష్టి పెడుతున్నారా. ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఎందుకు బల్కంపేట దేవాలయం పై దృష్టి పెట్టడం లేదనే అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.
ప్రవేశ ద్వారం వద్ద అపరిశుభ్రత.. భక్తులకు ఇబ్బందులుఆలయ ప్రవేశ ద్వారం సమీపంలోని గణేశ్ విగ్రహం వద్ద అపరిశుభ్ర వాతావరణం, నీరు నిల్వ ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే ఆలయంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల తొలగింపు వంటి కనీస సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. ఆదాయంపైనే శ్రద్ధా.. భక్తుల సౌకర్యాలు పట్టవా.?
ఆలయానికి వచ్చే ఆదాయం, కాంట్రాక్టుల నిర్వహణపై చూపుతున్న శ్రద్ధను భక్తుల సౌకర్యాలు, ప్రసాదం నాణ్యత, పారిశుద్ధ్యంపై కూడా చూపించాలని భక్తులు కోరుతున్నారు. ఈవో, సూపరింటెండెంట్‌తో పాటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, బాల కార్మికుల వినియోగం, వసూళ్లు, కాంట్రాక్టు నిబంధనలు, పారిశుద్ధ్య లోపాలపై విచారణ జరపాలి. ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలవాల్సిన ఆలయంలో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పారదర్శకమైన నిర్వహణను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

●తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్

●జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 22

(సన్):ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

●తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 22

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి వైద్యసేవలు అందించిన ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, 100 శాతం గ్రాస్ వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, 5 శాతం ఇంక్రిమెంట్, 8 శాతం హెల్త్ బోనస్, మహిళలకు 180 రోజుల ప్రసూతి సెలవులు, ఈహెచ్ఎస్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంబాల నరసయ్య, గట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

క్వింటాల్‌కు రూ.9,260 గరిష్ఠ ధర





ఆదిలాబాద్, అక్టోబర్ 22

ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం సీసీఐ, ప్రైవేటు వ్యాపారుల ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ ప్రత్యేక పూజలు నిర్వహించి కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 33 జిన్నింగ్ మిల్లులు, 18 ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పత్తికి కనీస మద్దతు ధర రూ.8,669 కాగా, ప్రైవేటు మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ.9,260 వరకు ధర లభిస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు తాగునీరు, భోజనం, విశ్రాంతి సౌకర్యాలు కల్పించినట్లు ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, అధికారులు, , రైతులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

●పది రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

●ఉద్యోగుల సమ్మెకు బీఆర్ఎస్ నాయకుడు ముంజాల భిక్షపతి గౌడ్ సంఘీభావం

ములుగు, అక్టోబర్ 22

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు, బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గత పది రోజులుగా సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు గురువారం ఆయన సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ముంజల భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.. దాదాపు 20 ఏళ్లుగా వైద్య ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి వైద్యసేవలు అందించిన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ వంటి కార్యక్రమాల





విజయవంతంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయడంతోపాటు 100 శాతం గ్రాస్ వేతనాలు చెల్లించాలని, జీవో నంబర్ 1195ను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి ఉద్యోగులను స్టేట్ హెల్త్ సొసైటీ పరిధిలో కొనసాగించాలని కోరారు. ప్రతి నెల 5వ తేదీలోగా జీతాలు చెల్లించాలని, వార్షికంగా 5 శాతం ఇంక్రిమెంట్, 8 శాతం లాయల్టీ బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు. విధుల్లో ఉన్న ఉద్యోగి మరణిస్తే కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.పది రోజులుగా ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ముంజాల భిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..